# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శనివారం 27, సెప్టెంబర్ 2025


## బతుకమ్మ నిమజ్జనానికి

# ఏర్పాట్లేవీ..?



- ప్రతి ఏటా చీకటిల్లోనే బతుకమ్మల నిమజ్జనం...
- సర్పంచ్‌లు లేకనే ఇక్కట్లు?



దిలావర్పూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

*తెలంగాణ రాష్ట్ర మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండగ బతుకమ్మ. చిన్న పెద్ద తేడా లేకుండా ఆనందోత్సాహాలతో 9 రోజులు 9 విధాలుగా కొలుస్తూ సద్దుల బతుకమ్మ రోజు నిమజ్జనం చేస్తారు. అయితే దిలావర్పూర్ మండలంలోని సాంగ్వి, రత్నాపూర్ కాండ్లి పుష్కర ఘాట్లు ఉండడంతో బతుకమ్మ నిమజ్జనాలకు ఇబ్బంది లేదు. మిగతా గ్రామాలలో ప్రతి ఏటా  ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ సమీప వాగుల్లో చెరువుల్లో బురద నీటిలో ఇబ్బందులు పడుతూ బతుకమ్మలు నిమజ్జనాలు చేస్తున్నారు.*

2 లో..

# వీరనారి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



నస్పూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పురుషోత్తమ నాయక్, రజక సంఘాల నాయకులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ విముక్తి ఉద్యమంలో నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరు ఐలమ్మ చేరికతో అణగారిన వర్గాల అభ్యున్నతి, భూమి కోసం, భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంగా రూపుదాల్చిందని, వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దిశానిర్దేశం చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిపిందని, బడుగు, బలహీన వర్గాల కోసం, దుక్కి దున్నే వాడిదే భూమి అనే నినాదంతో భూస్వాములకు, రజాకార్ల అఘాయిత్యాలకు, ఆగడాలకు ఎదురు నిలిచిందని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని ప్రభుత్వం మిగతా 2లో..

## జీతాలు ఇవ్వడంలో కాంగ్రెస్ విఫలం

- ఎమ్మెల్యే కోవలక్ష్మి

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

గిరిజన ఆశ్రమ పాఠశాల, హాస్టళ్లలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి విమర్శించారు. గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని మిగతా 2లో..




## ఎలుగుబంటి దాడిలో

# దంపతులు మృతి

- అనాథలైన ముగ్గురు కూతుళ్లు, కొడుకు
- బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం: ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ

సిర్పూర్ (టి), సెప్టెంబర్ 26, ప్రభాతవార్త





కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సిర్పూర్ (టి) మండలంలోని పెద్ద బండ ఫారెస్ట్ బీట్ భీమన్నదేవర సమీపంలో అచెల్లి గ్రామానికి చెందిన పశువుల కాపలదారులు శేఖర్, సుశీల గురువారం రాత్రి మృతదేహాలు లభ్యం కావడం కలకలం రేపింది.  కాగజ్‌నగర్ డిఎస్పి, అటవీశాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ఫోరెన్సిక్ నివేదిక ఆధారంగా ఎలుగుబంటి దాడిలో మృతి చెందినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. మృతులకు ముగ్గురు కూతుర్లు  ఒక కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విట్టల్ సిర్పూర్ సామాజిక ఆసుపత్రికి మిగతా 2లో..



## బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్‌లతో కలిసి అన్ని శాఖల అధికారులతో బతుకమ్మ పండుగ సంబరాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న  మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన ఆవరణలో బతుకమ్మ పండుగ వేడుకలను నిర్వహించాలని తెలిపారు. ఈ వేడుకలలో కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళ అధికారులు, ఉద్యోగులు, మిగతా 2లో..

## బతుకమ్మ నిమజ్జనానికి
# ఏర్పాట్లేవి..?

**(మొదటిపేజీ తరువాయి)**

మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయ కోనేరులో బతుకమ్మ నిమజ్జనాలు చేస్తారు. గుండంపల్లి, సముందర్ పల్లి, సిర్గాపూర్, కాల్వ, కంజర్ బన్సపల్లిలో స్థానిక చెరువుల్లో మహిళలు నిమజ్జనాలు చేస్తారు. అయితే అక్కడ లైటింగ్ తాగునీరు సరైన సదుపాయాలను కల్పించాలని మహిళలు కోరుతున్నారు. గ్రామాలలో సర్పంచులు లేకపోవడం వల్ల ప్రజలు ఎవరిని అడగాల్లో అయోమయంలో పడిపోయారు.. ప్రస్తుతం గ్రామాలలో ప్రత్యేక అధికారులు ఉన్నారు. వారిని ఏదైనా అడిగితే పైనుంచి ఎలాంటి సమాచారం రాలేదని ఏదైనా చేయాలంటే తమ జేబు నుండి పెట్టాలని సమాధానం ఇస్తున్నారు. వర్షాలు విస్తారంగా కురవడంతో చెరువులో వాగులు నదులు నిండుగా ఉన్నాయి. ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా నిమజ్జనాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో అరుణారాణినీ వివరణ అడగగా.. ప్రస్తుతం పై అధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని, చివరి వరకు ఎటువంటి ఆదేశాలు వచ్చిన చర్యలు చేపడతామని ఆమె తెలిపారు. ఎక్కడైనా ఇబ్బంది ఉంటే వాటిపై దృష్టి సారిస్తామని తెలిపారు.

## బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

**(మొదటిపేజీ తరువాయి)**

మహిళా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలలో బతుకమ్మ సంబరాలపై హోర్డింగ్‌లు ఏర్పాటు చేయాలని, బతుకమ్మ ముగింపు రోజు అధికారులు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బతుకమ్మ ఆడే ప్రదేశాలు, నిమజ్జనం చేసే చెరువులు, వాగుల వద్ద పారిశుధ్యం పనులు చేపట్టి వెలుతురు ఉండేలా విద్యుత్ దీపాలు ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలుగుబంటి దాడిలో దంపతులు మృతి

**(మొదటిపేజీ తరువాయి)**

చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్న ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందే సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అటవీ శాఖ అధికారుల సమగ్ర నివేదిక అందిన తర్వాత తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు, కుటుంబంలో ఒకరికి కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగం ఇప్పిస్తామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. ఫోరానిక్స్ వారు ఇచ్చిన సమాచారంతో మృతులు ఎలుగుబంటి దాడిలో మరణించినట్లు ఎఫ్డిఓ సుశాంత్ కుమార్ తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఒకరికి పది లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందిస్తామని అన్నారు. ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు బాధిత కుటుంబానికి పదివేల రూపాయల అందించారు. సిర్పూర్ సామాజిక ఆసుపత్రి వద్ద డిఎస్పి వహీదుద్దీన్ సిఐ సంతోష్ కుమార్ ఎస్సైలు సిర్పూర్ సిహెచ్ సురేష్‌కుమార్ కౌటాల ఎస్సై చంద్రశేఖర్ చింతల మానేపల్లి ఎస్సై నరేష్ సంఘటన స్థలానికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వీరిని పరామర్శించిన వారిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సిడం గణపతి, సిర్పూర్ మాజీ ఎంపీపీ ఈర్థ సత్యనారాయణ యాదవ్, సోహెల్ ధోని రవీందర్ కిషోర్ మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు ఉన్నారు.

## జీతాలు ఇవ్వడంలో కాంగ్రెస్ విఫలం

**(మొదటిపేజీ తరువాయి)**

కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 15 వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి ౣ, బారాస నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 15 రోజులుగా నిరసనలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 7 నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో భారత నాయకురాలు మరుసుకుల సరస్వతి, అలిబిన్ అహ్మద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం





**(మొదటిపేజీ తరువాయి)**

అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం, రజక వృత్తిదారుల సంఘం ప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సారంగాపూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

తెలంగాణ వీరనారిగా పేరొందిన చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బీజేఎల్పీ నేత,నిర్మల్ ఎమ్మెల్యేమాహేశ్వర్ రెడ్డి మండలంలోని ఆలూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే శుక్రవారం పూలమాల వేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన తొలి భూ పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరనారి అని కొనియాడారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా ఆమె చేసిన తిరుగుబాటు స్ఫూర్తిదాయకమైన చరిత్రను అందించిందని అన్నారు. తెలంగాణ ఉద్యమాల్లో ఆమె పాత్ర ఎంతో ఉందన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని, ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మండల బీజేపీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు నరేష్, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**నర్సాపూర్ (జి), సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఆమె జయంతిని రజకులు ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి పాలు, పూలతో అభిషేకాలు చేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు ఆమె చేసిన త్యాగాలను, పోరాటాన్ని గుర్తుచేసుకొని కృతజ్ఞతలు తెలియజేశారు. ఆమె స్ఫూర్తితో తెలంగాణలో మనం ముందుకు సాగాలని పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సట్ల శ్రీను ఉపాధ్యక్షుడు సట్ల రవి మరియు సయేందర్, లింగం, పీరాజీ, గంగన్న, శ్రీను, శివ్వయ్య, లక్ష్మణ్, పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమార్చన

**తిర్యాని, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త**



దుర్గమాత శరన్న వరాత్రులు తిర్యాని మండలంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని దేవి మండపాల వద్ద ప్రత్యేక అలంకణలు చేస్తూ ప్రతి రోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శరన్నవరాత్రుల్లో శుక్రవారం ఐదవ రోజు కావడంతో తిర్యాని మండల కేంద్రంలోని స్థానిక హన్మాన్ ఆలయంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మహిళలు కుంకుమార్చన చేశారు.అలగే గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ ఆలయంలోని దుర్గమాత వద్ద అమ్మవారిని నోట్ల కట్టలతో అలంకరించారు, అనంతరం మహిళలు కుంకుమార్చన చేశారు. కన్యక పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు మంగళ హరతులను వెలిగించి అమ్మవారి పాటలతో సాముహిక కుంకుమార్చన నిర్వహంచారు.

## సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ (ఏఐటీయూసీ) యూనియన్ కన్వీనర్ బాలేష్ డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం రూ.26000 చెల్లించాలని, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి ప్రభుత్వమే గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సుభాష్, వెంకటేష్, కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి
# 15 కోట్లు మంజూరు

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

నూతనంగా ఏర్పడినా కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రములోని ఆసిఫాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఎస్టిఎస్డిఎఫ్ నిధులు రూ.15 కోట్లు మంజూరైనట్లు డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ సుందరీకరణ, బీటీ రోడ్లు, 20 వార్డులలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణము కొరకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ధన్యవాదాలు తెలిపారు.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు క్రికెట్ గ్రౌండ్లో ఈ నెల 29 సోమవారం జరిగే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను హిందూ ఉత్సవ సమితి సభ్యులు, మున్సిపల్ అధికారులతో కలిసి సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ వేడుకలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పట్టణానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున ఈ వేడుకలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్, డీఈ రమాదేవి, మాజీ కౌన్సిలర్ సింధం శ్రీనివాస్, మండల అధ్యక్షులు పుల్ల అశోక్, శివ గౌడ్, అరుణ్ లోయ, లక్ష్మణ్, సంతోష్, సాయి, బాబురావు, పేపర్ మిల్లు అధికారులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుందాం

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని జిల్లా అభివృద్ధికి అందరం కలిసి కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలతో జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని, భూమి, భుక్తి, వెట్టి చాకిరీ నుండి విముక్తి, సామాజిక చైతన్యం కోసం, బహుజనుల హక్కుల కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. రజక సామాజిక వర్గంలోని పిల్లలను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, ఉన్నత చదువుల కోసం ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలలో నిలవాలని, సమాజానికి తమ వంతు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, జిల్లా రజక సంఘం అధ్యక్షులు కడతల మల్లయ్య, ప్రతినిధులు రవీందర్, భూమయ్య, సతీష్, మధుకర్, శంకర్, మారుతి, సరస్వతి, వెనుకబడిన తరగతుల కుల సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

**వేమనపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

వేమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.రాజేష్, డా.అన్వేష్ ఆధ్వర్యంలో స్వస్థ నారి శక్తి అభియాన్ పరివార్ పథకంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిపుణులైన వైద్య బృందంచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఇట్టి వైద్య శిబిరంలో డా.వైభవ కృష్ణ జనరల్ మెడిసిన్,డా.దివిజ పీడియాట్రిషన్,డా.సాగర్ జనరల్ సర్జియన్ వైద్యులు పాల్గొని 146 మంది రోగులను పరీక్షించారు.ఇట్టి రక్తహీనత బీపీ,షుగర్ పరీక్షలు చేసి మందులు అందజేసారు.వారు మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబానికి మూలాధారం అని ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని రక్తహీనత నివారణకు గర్భిణులు బాలింతలు పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజిక ఆరోగ్య అధికారులు కె.రాజారెడ్డి, పుట్ట సత్తయ్య, సూపర్వైజర్స్ అపరంజి, రామిశెట్టి బాపు, ఎంఎల్‌హెచ్‌పి కీర్తి, శ్రీవాణి, తేజస్వి, మానస, ఫార్మసీ ఆఫీసర్ మంజుల, ల్యాబ్ టెక్నీషియన్ సౌందర్య, డిఈఓ శివప్రసాద్, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, మంజుల, కళావతి, రాజ్యలక్ష్మి, శ్రీలత, శైలజ ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

## బెజ్జూర్‌లో కోనేరు అభిమానుల సంబరాలు

**బెజ్జూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

బెజ్జూర్ మండల కేంద్రంలో శుక్రవారం కోనేరు అభిమానులు, నాయకులు సంబరాలు చేసుకున్నారు. తాజా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో వారు సంబరాలు నిర్వహించారు. బస్టాండ్ ఏరియాలో ప్రధాన రహదారిపై బాణసంచా పేల్చి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మూడోసారి కోనేరు కోనప్ప ఎమ్మెల్యేగా గెలవడం తత్తమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కోనేరు అభిమానులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## గుడి గుడికో జమ్మి చెట్టు: రాథోడ్ అశోక్

**సారంగాపూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

ఊరి ఉరికో జమ్మి చెట్టు గుడికు జమ్మి చెట్టు నాటుతున్నట్లు గ్రీన్ ఇండియా చాలెంజ్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ అశోక్ అన్నారు. శుక్రవారం సారంగాపూర్ మండలం అడెల్లి ఆలయం ఆవరణలో జమ్మి చెట్టును ఆలయ చైర్మన్ భోజనం తో కలిసి నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాది రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా ఈ మొక్కలు నాటినట్లు ఆయన పేర్కొన్నారు. భావితరాలకు జమ్మి చెట్టు యొక్క ప్రాముఖ్యత తెలిసేలా ప్రతి గ్రామంలో ఈ మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ గౌడ్ సతీష్ గౌడ్, సుశాంత్, రాజేశ్వర్, మాజీ సర్పంచ్ రాజన్న తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే సమక్షంలో బిజెపిలో చేరిన కాంగ్రెస్ నేత

**దిలావర్పూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

నరేంద్ర మోడీ నాయకత్వపు విలువలను చూసి కాంగ్రెస్ నేతలు బిజెపిలో చేరుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం దిలావర్పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నేత మాజీ ఎఫ్ఎస్‌సిఎస్ డైరెక్టర్ కుంట గంగారెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం నడుపుతున్న కాంగ్రెస్‌ను వీడి ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న బీజేపీలోకి చేరినట్లు ఆయన తెలిపారు. ఇందులో సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, వీరేష్, శైలేశ్వర్, నిరంజన్ రెడ్డి, మెహబూబ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## మెడిసిన్‌లో మెరిసిన పేదింటి బిడ్డ

**కెరిబెరి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త,**

పేదిట్లో పుట్టి నీటిలో మంచి ప్రతిభను కనబరిచి మెడిసిన్ సీటు కైవసం చేసుకొని మండలంలో మంచి పేరు తెచ్చుకున్న సపుర ఫాతిమాను అందరూ అభినందించారు. మండలంలోని సుల్తాన్ కూడా కాలునికి చెందిన ఫాతిమా చిన్నప్పటినుంచి చదువులో చురుగ్గా ఉండేదని కుటుంబ సభ్యులు తెలిపారు తమ బిడ్డ మెడిసిన్‌లో సీటు తెచ్చుకోవడం తమకు గర్వకారణం అన్నారు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క శుక్రవారం వారి నివాసానికి వెళ్లి విద్యార్థిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదివి దేశవ్యాప్తంగా ప్రతిభ కనబరుస్తుండటం గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో సఫూర ఫాతిమ మంచి వైద్యురాలిగా మారి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. యువతకు చదువులో నిబద్ధత, కష్టపడే తత్వం ఉంటే ఎటువంటి విజయాలనైనా సాధించవచ్చని అన్నారు. సఫూర ఫాతిమ కుటుంబ సభ్యులను అభినందించిన సుగుణక్క, విద్యార్థినికి తన తరుపున పూర్తి సహకారం అందిస్తాని భరోసా ఇచ్చారు.



## వంతెన లేక చికిత్స ఆలస్యమై ఆగిన వృద్ధుడి ఊపిరి

### - వారం వ్యవధిలోనే ఇద్దరి మృతి

**కెరిమెరి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

అనార్పల్లి వాగుపై వంతెన లేక ఓ వృద్ధుడికి చికిత్స ఆలస్యమై ఊపిరాగిన సంఘటన శుక్రవారం మండలంలోని చోటుచేసుకుంది. జనకాపూర్ గ్రామానికి చెందిన పవర్ బిక్కు నాయక్ (78) గురువారం మధ్యాహ్నం ఛాతిలో నొప్పిగా ఉందని కుటుంబీకులకు తెలపగా గ్రామస్తులు బిక్కు నాయక్‌ను ఆటోలో ఆసుపత్రి తరలించేందుకు అనార్పల్లి వాగుకు వద్దకు వచ్చారు. గురువారం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు అనార్పల్లి వాగు ఉద్రిక్తంగా ప్రవహిస్తూ ఉండడంతో అవతలి వైపు వెళ్లే మార్గం లేక దిక్కుతోచని స్థితిలో జనకాపూర్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు. మళ్లీ శుక్రవారం ఉదయం 7 గంటలకు చాతిలో నొప్పి ఎక్కువగా ఉందని చెప్పడంతో కెరిమెరి ఆసుపత్రికి తరలించే క్రమంలో అనార్పల్లి వాగు వద్ద నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో అతి కష్టం మీద గ్రామస్తులు భుజాలపై మోసుకొని వాగు దాటించే ప్రయత్నం చేసిన వాగు మధ్యలోనే బిక్కు నాయక్ ప్రాణాలను వదిలారు. గతం వారం క్రితం కరంజవాడ గ్రామానికి చెందిన మందడి కోసు అనే గ్రామపంచాయతీ కార్మికుడు వాగు దాటలేక సమయానికి చికిత్స అందక మృతి చెందాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనర్పల్లి గ్రామం వద్ద వాగుపై వంతెన నిర్మించి అక్కడి గ్రామాల ప్రజల కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఈనెల 28న ఉచిత డాగ్ వ్యాక్సినేషన్ క్యాంప్

**కాగజ్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

ప్రపంచ ర్యాబీస్ దినోత్సవం సందర్భంగా ఈనెల 28న కాగజ్ నగర్ మండలం ప్రాథమిక వెటర్నరీ సెంటర్‌లో ఉచిత డాగ్ వ్యాక్సినేషన్ శిబిరం నిర్వహించనున్నట్లు కాగజ్‌నగర్ మండల ప్రాథమిక వెటర్నరీ సెంటర్ డాక్టర్ పరిమళ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు నిర్వహించే క్యాంపులో అన్ని జాతుల కుక్కలకు ఉచిత యాంటీర్యాబీస్ వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అన్ని కుక్కలను ర్యాబీస్ నుండి రక్షించడానికి వ్యాక్సినేషన్ వేయించాలని కోరారు. మన సమాజాన్ని ర్యాబీస్ రహితంగా మార్చడానికి అందరం కలిసి చర్యలు తీసుకుందామని పిలుపునిచ్చారు.

# జిల్లాలోని 73 మద్యం దుకాణాలకు గెజిట్ నోటిఫికేషన్

## - మంచిర్యాల జిల్లా ఆబ్కారీ, మద్య నిషేధ శాఖ అధికారి కె.జి. నందగోపాల్

**నస్పూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా పరిధిలోని 73 మద్యం దుకాణాలకు 2025-27 సంవత్సరానికిగాను గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని జిల్లా ఆబ్కారీ, మద్య నిషేధ శాఖ అధికారి కె.జి. నందగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మద్యం దుకాణాలు స్లాబ్‌ల వారీగా 50 లక్షల రూపాయలు 15, 55 లక్షల రూపాయలు 17, 60 లక్షల రూపాయలు 13, 65 లక్షల రూపాయలు 28 లుగా నిర్ణయించడం జరిగిందని, 6 షెడ్యూల్ తెగల దుకాణాలు, 10 షెడ్యూల్డ్ కులాల వారికి, 6 గౌడ కులస్తులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. 21 సంవత్సరాలు పైబడిన వారు, ఎక్సైజ్ రెవెన్యూ బాకీ లేనివారు, కోర్టులలో దివాలా దారిగా పేర్కొనబడని వారు, గౌడ/ షెడ్యూల్డ్ కులములు/ షెడ్యూల్డ్ తెగల వారుగా రాష్ట్ర ప్రభుత్వం చేరీ చేయబడిన సర్టిఫికెట్లు గల వారు అర్హులని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి అక్టోబర్ 18 వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ పని దినాలలో కార్యాలయ పని వేళలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో గల సన్ షైన్



సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్, హైదరాబాద్ లోని కమిషనర్, ఆబ్కారీ మద్య నిషేధ శాఖ కార్యాలయంలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 23వ తేదీ ఉదయం 11 గంటలకు నస్పూర్ పోలీస్ స్టేషన్ సమీపంలోని పి.వి.ఆర్. గార్డెన్స్‌లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 3 లక్షల రూపాయలుగా దరఖాస్తు రుసుము నిర్ధారించడం జరిగిందని, ఆసక్తి గల వ్యక్తులు ఒక ఎ4 దుకాణానికి ఎన్ని దరఖాస్తులు అయినా సమర్పించవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్, దరఖాస్తుదారుల సమక్షంలో వీడియో రికార్డింగ్ ద్వారా నిష్పక్షపాత పద్ధతిలో ఎంపిక ప్రక్రియ విధానం ద్వారా జరుగుతుందని, ఒక వ్యక్తి ఒకటి కన్నా ఎక్కువ దుకాణాలను పొందే వెసలుబాటు కల్పించడం జరిగిందని తెలిపారు. బ్యాంకు గ్యారంటీ విషయంలో మార్పులు చేయడం, లైసెన్స్ ఇన్స్టాల్మెంట్ విషయంలో మార్పులు చేయడం, కేటాయింపు పద్ధతిలో ఆసక్తికర మార్పులు చేయడం జరిగిందని, లైసెన్స్ రుసుము 6 ఇన్స్టాల్మెంట్లకు పెంచడం ద్వారా బ్యాంకు వారంటీని సమర్పించే విషయంలో వెసలు బాటు కలిగించడం, కావలసిన పెట్టుబడి మొత్తాన్ని 25 శాతానికి తగ్గించడం జరిగిందని తెలిపారు. అన్ని ఎ4 మద్యం దుకాణాలు వాక్ఇన్ స్టోర్స్‌గా బదలాయించుకునేందుకు వీలు కల్పించడం జరిగిందని, ఈ స్టోర్‌లో అన్ని లిక్కర్ సంబంధిత వస్తువులను ఉంచవచ్చని, పర్మిట్ రూమ్స్ విధానం కొనసాగించబడుతుందని తెలిపారు. దరఖాస్తు తో పాటు 3 కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, స్వీయ ధ్రువీకరణ చేసిన పాన్ కార్డు, ఆధార్ కార్డు ప్రతులు, కుల ధ్రువీకరణ పత్రం గౌడ/ షెడ్యూల్డ్ కులములు/ షెడ్యూల్డ్ తెగల దుకాణాలకు దరఖాస్తు తో పాటు సమర్పించాలని తెలిపారు.



## బతుకమ్మ పండుగ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక

### - టిపిసిసి ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ

**కెరిమెరి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు. శుక్రవారం మండలంలోని మోడీ ఝరి గ్రామంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల ఆవరణలో ఇందిరా ఫెలోషిప్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు సుగుణక్క ముఖ్యఅతిథిగా హాజరై తీరొక్క పూలతో అలంకరించిన బతకమ్మ మహిళలతోఆడి పండుగను ఉత్సాహభరితంగా మార్చారు. పూలతో ఆడే ఈ పండుగ సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. మహిళల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీరహిత రుణాలు, చేతి వృత్తి పనులు చేసే మహిళలకు ఆర్థిక సహాయం, గృహ నిర్మాణంలో ప్రాధాన్యం, విద్యావంతులైన బాలికలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు వంటి పథకాలు మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, మాజీ జడ్పిటిసి లక్ష్మన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ అహ్మద్, కెరమెరి మండల ప్రెసిడెంట్ ఆత్రం కుసుం రావు, సుజాయత్ ఇందిరా ఫెలోషిప్ సభ్యులు కోవా ఇంద్రబాయి, కనక ప్రతిభ, ఆత్రం మహేశ్వరి, కౌసల్య, ఏశోద తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి అవార్డు సాధించిన మంచిర్యాల జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన అధికారులు

**నస్పూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

జల్ సంజయ్ జన్ భగీదారి అవార్డుకు మంచిర్యాల జిల్లా ఎంపిక కావడంలో విశేష కృషి చేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి మొక్కను అందజేశారు. జిల్లాలో పూర్తి అయిన 84 వేల 549 పనులను కేంద్ర బృందం తనిఖీ చేసిన అనంతరం జిల్లాలో భూగర్భ జలాల అభివృద్ధికై కృషి చేసినందుకుగాను మంచిర్యాల జిల్లాను అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి అవార్డు మంచిర్యాల జిల్లాకు రావడానికి కృషి చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పి.ఎం.కె.ఎస్.పై సిబ్బంది పాత్ర చాలా ఉందని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎపిఓలు, ఈసిలు, టిఎలు, సిఓలు, ఎఫ్ఎలు పాల్గొన్నారు.

## విద్యార్థి భవిష్యత్తుకు పోషకులు అధ్యాపకులే కీలకం

**దిలావర్పూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

విద్యార్థుల భవిష్యత్తుకు అధ్యాపకులు పోషకులే కీలకమని ప్రిన్సిపల్ సుదర్శన్ అన్నారు. శుక్రవారం దిలావర్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పోషకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఇల్లు కళాశాల సమన్వయం చాలా ముఖ్యమని తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డ్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు ఈ సమావేశం చేపట్టినట్లు తెలిపారు. కళాశాలలో నిష్ణాతులైన అధ్యాపకులతో బోధన జరుపుతున్నామని తెలిపారు. అంతేకాకుండా ఎప్‌సెట్, జేఈఈ, నీట్ ప్లాట్ వంటి పోటీ పరీక్షలకు ఆన్‌లైన్ క్లాసులను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భద్రత కోసం ప్రతి తరగతిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు, 100 శాతం హాజరు గల వారికి మెడల్స్‌తో సత్కరించారు. ఇందులో అమ్మ ఆదర్శ పాఠశాల వైస్ చైర్మన్ కవిత ఈజీఎంసి రామారావు పోషకులు ఉన్నారు.






## ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

### - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

జిల్లాలో కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుండి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతున్నందున అధికారులు నీటిమట్టం స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నీటిమట్టం స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ఏర్పడే వరద పరిస్థితులను సమీక్షించాలని తెలిపారు. ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీటిమట్టంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజారక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంగ నీళ్ళ జాతర పాటల సిడీ ఆవిష్కరణ



**దిలావర్పూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

దిలావర్పూర్ మండలం సాంగ్వీ గ్రామంలో శుక్రవారం గంగ నీళ్ళ జాతర పాటల సిడిని ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు సుభాష్ మాట్లాడుతూ... గంగ నీళ్ల జాతర ప్రాముఖ్యతను తెలిసేలా ఈ పాటను రచించి పండగ వేల విడుదల చేయడం సంతోషకరమని తెలిపారు. ఈ పాటను రచించి గానం చేసిన మహిపాల్, ఎలిశెట్టి సుదర్శన్, మాధవి రాజాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భీమారెడ్డి, నరేష్, సంజీవ్, సత్యపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం

**సిరికొండ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



సిరికొండ మండల కేంద్రంలోని దుర్గామాత వద్ద మహిళలు శుక్రవారం సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సామూహిక కుంకుమార్చన పూజలో మహిళా అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు కుంకుమార్చన అనంతరం ఆ దుర్గమాత అమ్మవారి ఆశీస్సులను అందుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత సభ్యులు పాల్గొన్నారు.



## స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పై అశేష స్పందన

బజార్‌హాత్నూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్వస్తి నారి సశక్తి పరివార్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ భీమ్రావు ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ డాక్టర్స్ అయిన జనరల్ సర్జన్ డాక్టర్ హరిప్రసాద్, చర్మవ్యాధి వైద్యుడు డాక్టర్ రవి ప్రసాద్, అర్థోపెడిక్ వైద్యుడు అహ్మద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారుగా 280 వరకు అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు వచ్చారు. వచ్చిన రోగులనుని వైద్యుల బృందం పరీక్షించి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. వారికి కావలసిన మందులు, రక్త పరీక్షలు అందించడం జరిగింది. ప్రత్యేకమైన కేసులను రిమ్స్‌కి రిఫర్ చేశారు. అలాగే వైద్యురాలు శిల్ప ఏఎన్‌సి, పిఎన్‌సి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



## రజక మండలి ఆధ్వర్యంలో ఐలమ్మ వేడుకలు

సారంగాపూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి రజక మండలి మండలాధ్యక్షుడు చందాల సాయినాథ్ పూలమాల వేసిఅతని ఆధ్వర్యంలో వేడుకలు జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహారాజు రవి మాట్లాడుతూ ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం పోరాటాన్ని కొనసాగించింది.వెట్టినివెతిరేకిస్తూ, భూస్వాముల నిరంకుశత్వానికి ఎదురొడ్డి పోరాటం కొనసాగించిది, తెలంగాణలో జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో పాల్గొని ఉద్యమనికి వన్నె తెచ్చింది. ఈ వీరనారి మా యొక్క రజక జాతికి ప్రత్యేకమైనటువంటి గుర్తింపును తీసుకు వచ్చినటువంటి గొప్ప మహాత్మురాలుఅని తెలిపేను ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు లక్షుుుుుమ్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధానికి గ్రామస్తుల తీర్మానం

బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని దేగామా గ్రామంలో యువత మద్యానికి బానిస అవుతున్నారని శుక్రవారం రోజు గ్రామస్తులు మద్యం పూర్తిగా నిషేధించారు. ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. మద్యం అక్రమంగా వివిధ షాపులలో అమ్మకాలు కొనసాగడంతో వాటిని కూడా పూర్తిగా నిషేధించ డానికి చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖకు వినతి పత్రం అందజేశారు. వివిధ షాపులలో దొరికిన మద్యం సీసాలను ధ్వంసం చేశారు.



# శ్రామిక మహిళ సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వెన్షన్ జయప్రదం చేయండి

**- శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ ఎస్వి రమ**

కాగజ్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



కాగజ్‌నగర్ పట్టణంలోని సిఐటియు కార్యాలయం ఎదుట తెలంగాణ శ్రామిక మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వెన్షన్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు మరియు శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ ఎస్వీ రమ గారి ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్వి రమా మాట్లాడుతూ మొదటిసారిగా మన కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో వినయ్ గార్డెన్స్ నందు అక్టోబర్ 5, 6 తేదీలలో జరుగుతున్నాయని, రాష్ట్ర నలుమూలల నుండి వందలాది మంది కాకలుదీరిన మహిళా ఉద్యమ నాయకులు ప్రతినిధులుగా హాజరవుతున్నారు. రాష్ట్రంలో శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న ప్రత్యేక సమస్యలు, ఆర్థిక, రాజకీయ, సామాజిక, ఉద్యోగ భద్రత తదితర అంశాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తారు. ఇందులో భాగంగా మొదటి రోజు అక్టోబర్ 5 ఉదయం 1100 గంటలకు ఎస్పిఎం క్రికెట్ గ్రౌండ్ నుండి ఎస్బిఐ బ్యాంక్ రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు భారీ ప్రదర్శన, 1130 గంటలకు బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ ప్రదర్శన, బహిరంగ సభలో అఖిల భారత రాష్ట్ర కార్మిక నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. కావున 5న జరిగే కార్మిక ప్రదర్శన, బహిరంగ సభలో అన్ని రకాల స్కీమ్ వర్కర్లతో పాటు ఇతర రంగాల కార్మికవర్గం, శ్రామిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్ ముంజం. శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ త్రివేణి, వెలిశాల కృష్ణమాచారి. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వరూప. పద్మ.మరియు ఆర్పీలు సునీత. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అధునాతన సాంకేతిక వృత్తి విద్య

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

నస్పూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా నిరుద్యోగ యువతకు అధునాతన సాంకేతిక విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల, నస్పూర్, మందమర్రి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను సందర్శించి పనుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు నూతన పరికరాల ద్వారా అధునాతన సాంకేతిక విద్యను అందించే విధంగా ప్రభుత్వం ఎటిసిలను ఏర్పాటు చేసిందని తెలిపారు. యువత ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వృత్తి విద్యలో నైపుణ్యత సాధించి స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. అనంతరం మందమర్రి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండల పరిధిలో కొనసాగుతున్న పనుల పురోగతి వివరాలను పరిశీలించారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజా సంక్షేమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా ఇతర కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు గ్రామపంచాయతీలలో చేయూత పింఛన్ల పంపిణీ

**- మంచిర్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్**

మందమర్రి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట, పులిమడుగు గ్రామపంచాయతీల పింఛను లబ్ధిదారులకు తపాలా శాఖ సమన్వయంతో ఆయా గ్రామపంచాయతీల పంచాయతీ కార్యాలయాలలో చేయూత పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా ప్రాజెక్టు అధికారి (పింఛన్లు) డి. అన్నాజీ, టి.జి. ఆన్లైన్ సమన్వయకర్త నరేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సహదేవరావులు ఆయా గ్రామపంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్యాలయాలలో శుక్రవారం చేయూత పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. గతంలో లబ్ధిదారులు ప్రయాణ ఖర్చులు భరించుకొని తిమ్మాపూర్ గ్రామపంచాయతీ వెళ్లి పింఛను తీసుకునేవారని, సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా గ్రామపంచాయతీల పరిధిలోని పంచాయతీ కార్యాలయాలలో లబ్ధిదారులకు పింఛను అందించడం జరుగుతుందని తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- జిల్లా అదనపు కలెక్టర్, ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి**

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని ఖఃశుభ్రమైన గాలి ఆరోగ్యవంతమైన ప్రజలుగా అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్, ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో కార్యక్రమం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతయని, ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక నినాదంతో పర్యావరణ రక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ కాలుష్యం మానవ ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతోందని, నియంత్రణ దిశగా చెట్లు నాటడం, తక్కువ దూరాలకు వాహనాల వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యల ద్వారా గాలి నాణ్యతను పెంపొందించవచ్చని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుండే సమతుల్య వాతావరణాన్ని సృష్టించడంలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ విద్య అంబాసిడర్ జాతీయ హరిత దళం జిల్లా సమన్వయకర్త కటకం మధుకర్, మెప్మా అధికారి మోతిరాం, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో పోషకుల సమావేశం

**సారంగాపూర్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వకళాశాలలో శుక్రవారం పోషకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశనికి ముందు గా విద్యార్థుల తల్లిదండ్రులకు తరగతు గదులను, కళాశాలలో గల సౌకర్యలను అధ్యాపకులు చూపించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసినారు. ప్రిన్సిపాల్ శంకర్ మాట్లాడుతు ప్రభుత్వం పిల్లల కొరకు పుస్తకాలు, యూనిపాం అదేవిధంగా జె. ఇ.ఇ, ఐఐటీ, నీట్ ప్రెవేటు కళాశాలకు దిటుగా ప్రభుత్వకళాశాల భోదన జరుగుచున్నది. నూతనంగా పేస్ రికైజ్ఞనైజేష్షన్ చేస్తుంది. ప్రభుత్వ తరగతుగదులలో డిజిటల్ బోర్డులను మంజూరు చేయనున్నది. కాబట్టి మీరు మీ పిల్లలను నిత్యం కళాశాలకు పంపి ఇక్కడ అధ్యాపకులు చెప్పే పాఠాలు శ్రద్దగా వినుమని, ఇంటిదగ్గర చెదువూకోమాన్ని మీరు పిల్లకు చెప్పాలి. చదువు కోవడం ద్వారానే ఉన్నతమైన ఉద్యోగాలు, విలువలను అందుకోవచ్చు అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శంకర్, శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్‌పేట్ లో కోనేరు అభిమానుల సంబరాలు

**పెంచికల్ పేట్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



పెంచికల్ పేట్ మండల కేంద్రంలో శుక్రవారం సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అభిమానులు సంబరాలు చేసుకున్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీలో ప్రవీణ్ కుమార్ చేరికతో పార్టీకి దూరమయిన కోనప్ప అతని సోదరుడు జిల్లా పరిషత్ మాజీ ఛైర్మెన్ కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ అసంతృప్తితో పార్టీకి దూరంగా ఉంటూ ఇండిపెండెంట్ గా ప్రకటించుకుని ప్రజాసేవలో కొనసాగుతూ వచ్చారు. కార్యకర్తల అభిప్రాయం, బిఆర్ఎస్ పార్టీ ఆహ్వానం మేరకు గురువారం ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో కోనప్ప కృష్ణారావు పార్టీలో చేరగా వారికి పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటీఆర్ మాజీ మంత్రులు హరీష్ రావు జగదీశ్వర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెంచికల్ పేట్ మండల కేంద్రంలో కోనేరు అభిమానులు, కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో మాజీ కో అప్షన్ సభ్యులు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని తీసుకపోవడమే లక్ష్యం

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్**

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకుపోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ గత రెండు సంవత్సరాల కాలంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేసిన ప్రగతి నివేదికలను తెలంగాణ రైజింగ్ 2047 పేరట ఉన్న పుస్తకాలను మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల్లో తాము చేసిన అభివృద్ధి ప్రజలకు కండ్లకు కట్టే విధంగా దాపరికాలు చూపడానికి ప్రగతి నివేదికలు రూపొందించమన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు గోరంత పనిచేసి సామాజిక మాధ్యమాల్లో కొండంత ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజా సంక్షేమం లక్ష ్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు చరణ్, ఆర్టిఏ మెంబర్ లావుడ్య రమేష్, జిల్లా నాయకులు మునీర్, శివప్రసాద్, బలరాం నాయక్, ఖయ్యూమ్ పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పువ్వులతో బతుకమ్మను అందంగా పేర్చి, డీజే పాటలతో డ్యాన్సులు చేస్తూ బతుకమ్మలను తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. అలాగే కళాశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కే సునీల్ కుమార్ మాట్లాడుతూ రేపటి నుండి విద్యార్థులకు దసరా సెలవులు ఉన్నందున తమ తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల దవాఖాన్లపై చర్యలు తీసుకోవాలి

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



అవసరం లేకుండా అధిక డోసులు ఇచ్చి రోగుల ప్రాణాలతో చెలగాట మాడుతున్న ఆర్ఎంపి, పిఎంపి వైద్యులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ, కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల దవాఖాన్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారామ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ, కెవిపిఎస్ నాయకులు గోడిసెల కార్తీక్, దుర్గం దినకర్ మాట్లాడుతూ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా సుమారు 550 పైన ఆర్ఎంపి, పీఎంపి లు ఉన్నారని, గ్రామ, పట్టణ, మండల కేంద్రాలలో దవాఖానలు పెట్టి అందులో పదుల సంఖ్యలలో పడకలు ఏర్పాటు చేసుకొని హై డోస్ ఇంజెక్షన్స్, నీడిల్ గ్లూకోజ్‌లు రోగులకు ఇస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా అవసరం లేకున్నా మలేరియా, టైఫాయిడ్, ప్లేట్ లేట్స్ టెస్టులు నిర్వహించి రోగాలు రాకున్నా ఇంజక్షన్లు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా వైద్యాధికారులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**సారంగాపూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



మండలంలోని ఆలూర్ గ్రామంలో రూ. 32.50 లక్షలతో స్వర్ణ వాగు ఎడమగట్టుపై గల లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులు త్వరలో పూర్తి చేయాలని అధికారులకు అదేశించారు. ఈ పనులు పూర్తయితే గ్రామంలో రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**పెంచికల్ పేట్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ సాగర్ అనారోగ్య కారణాలతో ప్రయివేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుని సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా అతనికి మంజూరు అయినా 13500 రూపాయల చెక్కును ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు శుక్రవారం బిజెపి మండల నాయకులు బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమములో బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జునుగరి మధుకర్ నాయకులు నాగన్న, ప్రభాకర్, భాస్కర్, వైకుంఠం, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

